# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 164 మంగళవారం 17, ఫిబ్రవరి 2026 పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com




# గ్లోబల్ సౌత్‌కు భారత నేతృత్వం

**ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలు**
**భారత్ మండపంలో 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'**
**20వ తేదీ వరకు జరుగనున్న సదస్సు**
**ప్రపంచ దేశాలకు మోడీ ఆహ్వానం**
**45కు పైగా దేశాల ప్రతినిధుల రాక**
**ఏఐ రంగంలో కూడా భారత్ ముందడుగు**

**న్యూ ఢిల్లీ, (ప్రజాస్వరం):**
దేశ రాజధాని న్యూ ఢిల్లీ లోని భారత్ మండపం వేదికగా నిర్వహించనున్న 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'పై ప్రధాని నరేంద్ర మోడీ ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు ఈ సదస్సులో పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగంలో భారత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించడానికి ఇది మంచి వేదిక అవుతుందని పేర్కొన్నారు. సోమవారం ప్రారంభమై ఈ నెల 20వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరు కానున్నారు. గ్లోబల్ సౌత్ దేశాల భాగస్వామ్యంతో జరుగుతున్న తొలి ప్రధాన ఏఐ సమిట్ ఇదేనని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ సదస్సు ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాంకేతిక

..మిగతా 2లో







## దేశవ్యాప్తంగా సీసీటీవీ నెట్‌వర్క్

**కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళిక**
**మార్చి 31 నాటికి నక్సలిజానికి ముగింపు**
**కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి**
**నూతన జాతీయ భద్రతా నిర్మాణం**
**80 శాతం తగ్గిన మావోయిస్టుల హింస**
**ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ వేడుకలు**
**ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన అమిత్ షా**

## గీతం వర్సిటీకి సుప్రీం షాక్

**రూ.15 కోట్లు డిపాజిట్ చేయాలని ఆదేశం**
**విద్యుత్ బకాయిలపై కీలక తీర్పు**
**ఎస్పీడీసీఎల్ చొరవతో ఆదేశాలు**
**పెండింగ్ లో సుమారు రూ.118 కోట్లు**




# ఐదు పీఠాలు హస్తం వశం

**నగరపాలికల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర**
**కరీంనగర్ కోటపై కాషాయ జెండా**
**ఫలించిన బండి సంజయ్ వ్యూహం**
**ఎంఐఎంతో దోస్తీతో నిజామాబాద్‌లో కాంగ్రెస్**
**కొత్తగూడెంలో ఎర్రజెండా రెపరెపలు**
**సీపీఐ ఖాతాలో మేయర్ పదవి**
**బీఆర్ఎస్‌కు తప్పని నిరాశ**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణ రాష్ట్రంలో సోమవారం జరిగిన ఏడు నగర పాలక సంస్థల మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నికలు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని స్పష్టంగా చాటుకోగా, భారతీయ జనతా పార్టీ ఉత్తర తెలంగాణలో తన పట్టును నిరూపించుకుంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపలేకపోయింది, ఏ ఒక్క కార్పొరేషన్‌లోనూ ఖాతా తెరవలేకపోయింది. మొత్తం ఏడు కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ ఐదు స్థానాలను కైవసం చేసుకోగా, బీజేపీ ఒకటి, సీపీఐ ఒక స్థానంలో విజయం సాధించాయి. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ మున్సిపల్ పోరులో కాంగ్రెస్ పార్టీ నల్గొండ, మంచిర్యాల, రామగుండం మరియు మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థల్లో స్పష్టమైన మెజారిటీని సాధించింది. నల్గొండలో మొత్తం 48 స్థానాలకు గానూ 27 స్థానాలను గెలుచుకుని సొంతంగానే పీఠాన్ని అధిరోహించింది. ఇక్కడ మేయర్‌గా బుర్రి చైతన్య, డిప్యూటీ మేయర్‌గా మహ్మద్ అశ్రఫ్ అలీ

..మిగతా 5లో

# రైతులకు సర్కార్ శుభవార్త

**సన్న వడ్ల బోనస్ రూ.514 కోట్లు విడుదల**
**నేటి నుంచి రైతు భరోసా నిధుల జమ**
**యాసంగికి 1.46 కోట్ల ఎకరాలకు అందజేత**
**2.17 లక్షల రైతులకు లబ్ధి**
**కోతలపై చర్చకు చెక్**
**అన్నదాతలకు భారీ ఊరట**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
రాష్ట్ర రైతులకు తెలంగాణ ప్రభుత్వం మరోసారి శుభవార్త చెప్పింది. ఖరీఫ్ సీజన్‌లో సన్న వడ్ల కొనుగోళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం రూ.514.36 కోట్లను విడుదల చేసి, అర్హులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా

..మిగతా 6లో

# లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ నయా రికార్డ్.!



**ఫిబ్రవరి 17 నుంచి హైదరాబాద్‌లో ఘన ప్రారంభం**
**'TechBio Unleashed' థీమ్‌తో గ్లోబల్ చర్చలు**
**అంతర్జాతీయ నిపుణుల సమక్షంలో కీలక సెషన్లు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్ లక్ష్యంతెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 17, 18) జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ - ఏఐ, ఆటోమేషన్, జీవ శాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో

..మిగతా 2లో


# కరీంనగర్ కోటపై కాషాయ జెండా

**మేయర్, డిప్యూటీ మేయర్లుగా బీజేపీ అభ్యర్థులు**
**ఫలించిన బండి సంజయ్ ప్రయత్నాలు**
**సీఎం రేవంత్‌కు బండి సంజయ్ హెచ్చరిక**
**ఎంఐఎం, బీఆర్ఎస్‌తో కుట్రలు చేశారని ఆగ్రహం**
**ఆరు గ్యారెంటీలపై పోరాడతామని వెల్లడి**




# మధిరను మోడల్ సిటీగా మారుస్తాం..

**రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఫలితాలపై హర్షం**
**మధిరను మోడల్ సిటీగా చేస్తానన్న భట్టి**
**పట్టణాల్లోనూ ప్రజా మద్దతు దక్కిందని వెల్లడి**
**ప్రజల అచంచల విశ్వాసానికి నిదర్శనమన్న భట్టి**
**సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రశంసలు**
**అభివృద్ధి-సంక్షేమానికే ప్రభుత్వ ప్రాధాన్యత**
**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో

..మిగతా 5లో

# 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

**దాడులు, ఘర్షణలతో ఉద్రిక్తత**
**వాయిదా వేసిన అధికారులు**
**తొర్రూర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఘర్షణ**
**జనగామలో ఆందోళనలు**
**పెద్దపల్లి జిల్లాలోనూ అదే తంతు**
**పార్టీల పరస్పర విమర్శలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణలోని పలు మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికల సమయంలో తీవ్రమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణలు, మర్కింతో పులాటలు

..మిగతా 2లో



# త్రిష పేరుతో రాజకీయ రగడ

**తమిళనాడు బీజేపీ నేత దారుణ విమర్శలు**
**టీవీకే విజయ్‌తో ముడిపెడుతూ ఆరోపణలు**
**విజయ్ త్రిష ఇంట్లోంచి బయటకు రావాలని కామెంట్స్**
**సోషల్ మీడియాలో ఘాటుగా స్పందించిన త్రిష**
**రాకీయాలకు తన పేరు వాడొద్దని ఆగ్రహం**
**రిపీట్ అయితే చర్యలు తీసుకుంటానని వార్నింగ్**
**దిగొచ్చిన బీజేపీ నేత.. త్రిషకు క్షమాపణలు**



# గ్లోబల్ సౌత్‌కు భారత నేతృత్వం

**మొదటిపేజీ తరువాయి**

లభిస్తుందని భావిస్తున్నారు.

''సర్వజన హితాయ, సర్వజన సుఖాయ'' అనే థీమ్‌తో ఈ సమిట్ నిర్వహిస్తున్నారు. అందరికీ మేలు, అందరికీ సంతోషం కలిగే విధంగా కృత్రిమ మేధస్సును వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో ఈ అంశాన్ని ఎంచుకున్నట్లు ప్రధాని తెలిపారు. ప్రపంచ దేశాల పురోగతికి ఏఐ సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించాలన్న సంకల్పానికి ఇది ప్రతీక అని ఆయన అన్నారు. భారత్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో వేగంగా ఎదుగుతోందని, డిజిటల్ రంగంలో సాధించిన విజయాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. ఆధార్, యూపీఐ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వ్యవస్థలు ఇప్పటికే భారత సామర్థ్యాన్ని నిరూపించాయని అన్నారు. ఇప్పుడు ఏఐ రంగంలో కూడా భారత్ ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి రంగాల్లో ఇప్పటికే ఏఐ వినియోగం పెరుగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరచడం, విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన బోధన అందించడం, పంటల దిగుబడులను అంచనా వేయడం, ప్రభుత్వ సేవలను వేగవంతం చేయడం వంటి అనేక అంశాల్లో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ఈ సమిట్ ద్వారా భారత యువత ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయాలనేదే ప్రధాన లక్ష్యమని ప్రధాని పేర్కొన్నారు. దేశంలో స్టార్టప్‌ల సంఖ్య వేగంగా పెరుగుతోందని, అనేక అంకుర సంస్థలు ఏఐ ఆధారిత పరిష్కారాలను అందిస్తున్నాయని తెలిపారు. ఈ సదస్సు వల్ల భారత స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

అంతేకాకుండా డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను మరింత విస్తరించడంలో భారత్ ముందంజలో ఉందని ప్రధాని చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు తక్కువ ఖర్చుతో డిజిటల్ పరిష్కారాలను అందించగల సామర్థ్యం భారత్‌కు ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్లోబల్ సౌత్ దేశాలు సాంకేతిక రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు భారత్ భాగస్వామ్యాన్ని పెంచుతుందని తెలిపారు. సదస్సు సందర్భంగా వివిధ దేశాలు తమ ఏఐ విధానాలను, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను వివరించనున్నాయి. డేటా భద్రత, నైతిక ప్రమాణాలు, పారదర్శకత, ఉద్యోగావకాశాల సృష్టి వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. కృత్రిమ మేధస్సు వినియోగంలో మానవ విలువలను కాపాడడం కూడా ప్రధాన చర్చా అంశంగా ఉండనుంది.

ప్రపంచ స్థాయిలో ఏఐ వినియోగం వేగంగా పెరుగుతున్న ఈ సమయంలో, భారతదేశం ఆ రంగంలో నాయకత్వం వహించాలనే లక్ష్యంతో ఈ సమిట్‌ను నిర్వహిస్తోంది. ఇది కేవలం సాంకేతిక సదస్సు మాత్రమే కాకుండా, అభివృద్ధి చెందుతున్న దేశాలకు మార్గదర్శక వేదికగా నిలుస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. భారత్ మండపం వేదికగా జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమిట్' దేశానికి గర్వకారణంగా నిలవనుంది. భారత యువత ప్రతిభ, సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ, గ్లోబల్ సౌత్ దేశాలతో సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ సదస్సు నుంచి వెలువడే నిర్ణయాలు ఏఐ రంగంలో కొత్త అవకాశాలకు దారితీయనున్నాయి.




# కరీంనగర్ కోటపై కాషాయ జెండా

- **మేయర్, డిప్యూటీ మేయర్లుగా బీజేపీ అభ్యర్థులు**
- **ఫలించిన బండి సంజయ్ ప్రయత్నాలు**
- **సీఎం రేవంత్‌కు బండి సంజయ్ హెచ్చరిక**
- **ఎంఐఎం, బీఆర్ఎస్‌తో కుట్రలు చేశారని ఆగ్రహం**
- **ఆరు గ్యారెంటీలపై పోరాడతామని వెల్లడి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ రాజకీయాలకు గుండెకాయ వంటి కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనానికి దారితీసింది. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత కరీంనగర్ కార్పొరేషన్‌పై బీజేపీ జెండా ఎగురవేయడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగుతోంది. ఈ విజయం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడిన కేంద్రమంత్రి, స్థానిక ఎంపీ బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి కుట్రలు చేసినా, ప్రజాస్వామ్య బలం ముందు అవి చిత్తు అయ్యాయని ఆయన పేర్కొన్నారు.

కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. బీజేపీకి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని బండి సంజయ్ ఆరోపించారు. "క్రికెట్‌లో భారత్‌పై పాకిస్థాన్ ఘనవిజయం సాధించినట్లే, కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల కబడ్డీ ఆటలో అందరినీ ఓడించి బీజేపీ కప్ గెలుచుకుంది. బీజేపీ నుంచి మేయర్‌గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సునీల్ రావులను అభినందిస్తూ, ఇది బీజేపీ సైనికుల పోరాట పటిమకు దక్కిన గౌరవమని ఆయన అభివర్ణించారు. మెజారిటీ స్థానాలు సాధించిన తమను అడ్డుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రులను రంగంలోకి దించి, బీఆర్ఎస్, ఎంఐఎంతో చీకటి ఒప్పందాలు చేసుకున్నారని మండిపడ్డారు.

రాష్ట్రంలో అధికారం కోసం కొట్లాడుకుంటున్నట్లు నటించే కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు.. కరీంనగర్‌లో బీజేపీని అడ్డుకోవడానికి ఎలా ఒక్కటయ్యాయని బండి సంజయ్ ప్రశ్నించారు. ఫామ్ హౌజ్ వేదికగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా కుట్రలు పన్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ (14), ఎంఐఎం (3), బీఆర్ఎస్ (9) కలిపినా కేవలం 26 సీట్లు మాత్రమే ఉన్నాయని, మ్యాజిక్ ఫిగర్ దక్కకపోయినా అప్రజాస్వామికంగా మేయర్ పీఠాన్ని లాక్కోవాలని చూడటం సిగ్గుచేటని విమర్శించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్ల తిరుగుబాటు: పార్టీ విప్‌ను ధిక్కరించి, ప్రజా తీర్పును గౌరవించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లను బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు. అధిష్టానం నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వారు తీసుకున్న నిర్ణయం గొప్పదని కొనియాడారు.

ఎన్నికల వరకు రాజకీయాలు ఉంటాయని,




ఇకపై తమ ఏకైక లక్ష్యం కరీంనగర్ అభివృద్ధి అని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన నగర ప్రజలకు పలు హామీలు ఇచ్చారు. అవినీతి రహిత పాలన: కొత్తగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్లు నీతిమంతులని, నగరపాలక సంస్థలో పైసా అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను కలిసి కరీంనగర్ అభివృద్ధికి భారీగా నిధులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు 'లేటైనా లేటెస్టుగా' తీర్పునిచ్చారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోమని తెలిపారు.

2005లో తాను తొలిసారి కార్పొరేటర్‌గా ఎన్నికైన రోజును బండి సంజయ్ గుర్తు చేసుకున్నారు. "నాడు కార్పొరేటర్‌గా గెలిచినప్పటి కంటే, నేడు కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగిరినందుకు ఎంతో సంతోషంగా ఉంది" అని భావోద్వేగానికి లోనయ్యారు. రాష్ట్రంలో ఏ రాజకీయ మార్పుకైనా కరీంనగర్ వేదిక అవుతుందని, ఇక్కడ బీజేపీ గెలిస్తే రాష్ట్రంలోనూ అధికారం దక్కుతుందనే భయంతోనే ప్రత్యర్థి పార్టీలన్నీ ఒక్కటయ్యాయని విశ్లేషించారు. రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసే వరకు వదిలిపెట్టబోమని, ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని అల్టిమేటం ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నేతృత్వంలో కాంగ్రెస్ పతనానికి కరీంనగర్ నుంచే ముగింపు పలుకుతామని ధీమా వ్యక్తం చేశారు. "నన్ను అనవసరంగా కెలికి ఆట మొదలుపెట్టారు.. ఇప్పుడు ఈ ఆటకు నేనే ముగింపు ఇస్తా" అంటూ బండి సంజయ్ ఇచ్చిన అల్టిమేటం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ విజయంతో ఉత్తర తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం కావడమే కాకుండా, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఒక దిశానిర్దేశం చేసినట్లయింది.

# లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ నయా రికార్డ్.!

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ (USA) చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్స్ట్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ & డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్‌క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్. ఆర్ & డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్టులు నిర్వహించనున్నారు.

ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.



# 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

**మొదటిపేజీ తరువాయి**

జరిగాయి. కొన్నిచోట్ల దాడులూ సంభవించాయి. ఈ అన్ని పరిస్థితుల కారణంగా తెలంగాణ వ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా పడినట్లు అధికారులు ప్రకటించారు.

మొదట మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో పరిస్థితి తీవ్రంగా ఎదురైనది. ఇక్కడ 16 వార్డులలో బీఆర్ఎస్9, కాంగ్రెస్7 కౌన్సిలర్లు గెలుచుకున్నారు. దీంతో ఎక్స్‌అఫీషియో ఓట్లు కీలకంగా మారాయి. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎక్స్‌అఫీషియో సభ్యులుగా తమ పేర్లు నమోదు చేశారు. ఈ ఓట్ల ఫలితంగా పక్షాల బలానిలువ సమానంగా ఉంది. కడియం కావ్య ఓటుపై బీఆర్ఎస్ నాయకులు వ్యతిరేకత వ్యక్తం చేయడంతో సంఘటనలు మరింత ఉత్కంఠరహితంగా మారాయి.వరంగల్‌లో బీఆర్ఎస్ నాయకులు కావ్య పేరు ఎక్స్‌అఫీషియో సభ్యురాలిగా ఉంది అని మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు ఒకరిపై ఒకరు నినాదాలతో దాడికి సిద్ధమయ్యారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

ఇబ్రహీంపట్నంలో కూడా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక రేపటికి వాయిదా పడటంతో కొంతమంది కార్యకర్తలు ఆందోళనకు దిగారు. పోలీసులు ఉద్దేశపూర్వకంగా రెండు పార్టీ కార్యకర్తలను విడగొట్టారు.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇల్లందులో 21 మంది సభ్యులు ప్రమాణ స్వీకారానికి హాజరుకాలేకపోవడంతో వాయిదా చేయబడింది.

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలు, చైర్మన్, వైస్‌చైర్మన్ పేర్లపై పార్టీలు ఆమోదం వ్యక్తం చేయకపోవడంతో వాయిదా పెట్టబడినవి. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీలో కోరం లేని కారణంతో ఎన్నిక వాయిదా పడింది.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో పరిస్థితి మరింత ఉత్కంఠకరంగా ఉంది. 13వ వార్డులో బత్తుల వాణి కౌన్సిలర్‌గా గెలవడం, ఆమె మద్దతుదారులు చివరి క్షణంలో మరొక అభ్యర్థికి చైర్మన్ పదవి ఇవ్వబోతున్నారని తెలుసుకోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికేతరుల ప్రవర్తనపై భద్రతా భయంతో పరిస్థితి నియంత్రణకు మించి సాగింది.

సిరిసిల్ల మున్సిపాలిటీలో వైస్‌చైర్మన్‌గా బుర్రా నారాయణ పేరు ప్రకటించబడడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆగ్రహం ఉత్పన్నమైంది. సీల్డ్ కవర్‌లో ఇతర అభ్యర్థుల పేర్లతో పోలిస్తే సమస్య ఏర్పడింది.క్యాతనపల్లి మున్సిపాలిటీలో కూడా ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌ను అభ్యర్థులతో కలిసి రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టగా, కాంగ్రెస్ కార్యకర్తలు ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చివరకు కోరం లేనందున చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక రేపటికి వాయిదా వేశారు.

జనగామ మున్సిపాలిటీలో 30 వార్డుల్లో కాంగ్రెస్13, బీఆర్ఎస్13, సీపీఎం1 కౌన్సిలర్లు గెలుచుకోవడంతో అధికంగా ఉత్కంఠ ఏర్పడింది. ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓట్ల కారణంగా రెండు పార్టీలు సమానంగా ఉన్నందున స్వతంత్రులు కీలక పాత్రలోకి వచ్చారు. స్థానిక ఉత్కంఠలు, వాహనాల ఆడ్డుకోపులు, ఫిర్యాదులు కారణంగా చివరకు జనగామ ఎన్నికను కూడా వాయిదా పెట్టాల్సి వచ్చింది. ఇవి అన్ని తెలంగాణలోని 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదాపై ప్రధాన కారణాలుగా నమోదయ్యాయి. తొర్రూరు, ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నాకల్, జనగాం వంటి మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా పడటం ప్రజాస్వామ్య ప్రక్రియలో కొత్త సవాళ్లను చూపించింది.




# గీతం వర్సిటీకి సుప్రీం షాక్

- **రూ.15 కోట్లు డిపాజిట్ చేయాలని ఆదేశం**
- **విద్యుత్ బకాయిలపై కీలక తీర్పు**
- **ఎస్పీడీసీఎల్ చొరవతో ఆదేశాలు**
- **పెండింగ్ లో సుమారు రూ.118 కోట్లు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

విద్యుత్ బకాయిల చెల్లింపు విషయంలో గీతం యూనివర్సిటీకి, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కు మధ్య గత కొంతకాలంగా సాగుతున్న న్యాయపోరాటం ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. వీబీసీ ఫెర్రో అలాయస్ కంపెనీకి సంబంధించిన పాత విద్యుత్ బకాయిలను గీతం యూనివర్సిటీయే చెల్లించాలని ఎస్పీడీసీఎల్ పట్టుబడుతుండగా, తమకు దానికి సంబంధం లేదని వర్సిటీ వాదిస్తోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**అసలు వివాదం ఏమిటి?**

ఈ వివాదం మూలాలు వీబీసీ ఫెర్రో అలాయస్ అనే కంపెనీ వద్ద ఉన్నాయి. ఈ సంస్థ గతంలో భారీగా విద్యుత్ బకాయిలను (సుమారు రూ. 118 కోట్లు) పెండింగ్‌లో పెట్టింది. అయితే, ఇదే సంస్థ నుంచి గీతం యూనివర్సిటీ భూములను కొనుగోలు చేసింది. భూములతో పాటు బకాయిల బాధ్యత కూడా గీతం యూనివర్సిటీకే వర్తిస్తుందని విద్యుత్ సంస్థ వాదన. ఈ క్రమంలోనే, బకాయిలు చెల్లించకపోతే వర్సిటీకి విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామంటూ ఎస్పీడీసీఎల్ నోటీసులు జారీ చేసింది.

**హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు..**

ఎస్పీడీసీఎల్ ఇచ్చిన నోటీసులపై గీతం యూనివర్సిటీ తొలుత తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారించిన హైకోర్టు డివిజన్ బెంచ్, మధ్యంతర ఉత్తర్వుల కింద రూ. 54 కోట్లు చెల్లించాలని గీతం యూనివర్సిటీని ఆదేశించింది. అయితే, ఈ ఆదేశాలను సవాలు చేస్తూ గీతం యాజమాన్యం సుప్రీంకోర్టుకు వెళ్ళింది.

సుప్రీంకోర్టులో జరిగిన విచారణలో ఇరు పక్షాలు తమ వాదనలను బలంగా వినిపించాయి

**ఎస్పీడీసీఎల్ వాదన**

వీబీసీ ఫెర్రో అలాయస్ సంస్థ మరియు గీతం యూనివర్సిటీ రెండూ ఒకటేనని, వాటి మధ్య లోతైన సంబంధాలు ఉన్నాయని విద్యుత్ సంస్థ తరపు న్యాయవాదులు వాదించారు. ఆస్తి బదిలీ జరిగినప్పుడు బకాయిల బాధ్యత కూడా కొనుగోలుదారుపైనే ఉంటుందని పేర్కొన్నారు.

**గీతం యూనివర్సిటీ వాదన**

వీబీసీ సంస్థ చెల్లించాల్సిన బకాయిలకు, తమకు ఎలాంటి సంబంధం లేదని గీతం వర్సిటీ వాదించింది. వేరే సంస్థ చేసిన తప్పుకు తాము బాధ్యత వహించమనడం చట్టవిరుద్ధమని, ఇది తమపై అనవసరమైన ఆర్థిక భారం మోపడమేనని కోర్టుకు వివరించింది.

**సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**

ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం, ఈ కేసులో లోతైన విచారణ అవసరమని భావించింది. ముఖ్యంగా వీబీసీ సంస్థకు, గీతం యూనివర్సిటీకి మధ్య ఉన్న సంబంధం ఏమిటి? ఆ రెండు సంస్థలు ఒకే యాజమాన్యం కింద ఉన్నాయా లేదా? అనే విషయాన్ని హైకోర్టు సింగిల్ బెంచ్ తేల్చాలని ఆదేశించింది.అయితే, కేసు విచారణలో ఉన్నందున తక్షణ ఉపశమనంగా లేదా గ్యారెంటీగా నాలుగు వారాల్లో రూ. 15 కోట్లు డిపాజిట్ చేయాలని గీతం యూనివర్సిటీకి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ సొమ్మును డిపాజిట్ చేసిన తర్వాతే తదుపరి ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొంది.

ఈ తీర్పుతో గీతం యూనివర్సిటీ తక్షణమే రూ. 15 కోట్లు సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ భవిష్యత్తులో వీబీసీ మరియు గీతం సంస్థలు ఒకటేనని కోర్టు నిర్ధారిస్తే, వర్సిటీ మరిన్ని కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాల్సి ఉంటుంది. అలా కాకుండా రెండు వేర్వేరు సంస్థలని తేలితే గీతంకు ఊరట లభిస్తుంది. ప్రస్తుతం ఈ బంతి మళ్ళీ హైకోర్టు సింగిల్ బెంచ్ పరిధిలోకి వెళ్ళింది. రాష్ట్రంలోని భారీ విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్న గీతం వర్సిటీకి ఈ విద్యుత్ బకాయిల కేసు ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారింది. కోర్టు తుది నిర్ణయం ఎలా ఉంటుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి..

- **వాలీబాల్ కిట్టును అందజేస్తున్న సర్పంచ్ గణేష్...**

**గజ్వేల్, వర్గల్ ఫిబ్రవరి 15 (ప్రజాస్వరం):**

మండలంలోని తుంకి కల్స గ్రామంలో అంబేద్కర్ యూత్ యువకులకు ఆదివారం వాలీబాల్ కిట్‌ను గ్రామ సర్పంచ్ కొండగల్ల గణేష్ అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు కుక్కల శ్రీనివాస్, జొన్నాడ రాజు, మైలారం సహదేవ్, వంక కుమార్, నరసింహులు , కొండగల రమేష్ తదితరులు పాల్గొన్నారు



# తూప్రాన్ మున్సిపల్ బిఆర్ఎస్ కైవసం

**తూప్రాన్ ఫిబ్రవరి 16 (ప్రజా స్వరం )**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ బిజెపి మద్దతుతో టిఆర్ఎస్ చైర్మన్ పీఠం బొంది రజిని రవీందర్ గౌడ్ ఎన్నికయ్యారు వైస్ చైర్మన్ గా కొక్కొండ సమంత రెడ్డి కాశిరెడ్డి ఎన్నికయ్యారు తూప్రాన్ లో 16 వార్డులలో 9వార్డులలో విజయం సాధించినప్పటికీ కాంగ్రెస్ నలుగురు కౌన్సిలర్లు గెలవగా బిజెపి మద్దతు చైర్మన్ పీఠం కోసం టిఆర్ఎస్ లో నుండి ఇద్దరిని ఎలాగైనా లాగేందుకు ప్రయత్నాలు చేశారు కానీ ఫలించలేదు కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ బస్సును అడ్డుకునేందుకు దౌర్జన్యాన్ని దిగిన కాంగ్రెస్ నాయకులు పోలీసులు లాఠీ దులిపించి చక్కదిద్దరు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది మున్సిపాలిటీలో ప్రమాణ స్వీకారం అనంతరం ఓటింగ్ చేసే సమయంలో టిఆర్ఎస్ చెందిన ఐదో వార్డ్ సభ్యురాలు అయిన చెలిమెల ప్రియాంక మౌనం వహించడంతో బిజెపి చెందిన ఏడో





వార్డు సభ్యుడైన మన్నె స్వామి టిఆర్ఎస్ మద్దతు ఇవ్వడంతో చైర్మన్ గా బొంది రజిని రవీందర్ గౌడ్ ఎన్నికయ్యారు కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై నినాదాలు చేయడంతో పోలీసులు చదరగొట్టారు మున్సిపల్ వద్ద తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు తో జాగ్రత్తలు తీసుకున్నారు మెదక్ ఎస్పీ డివి శ్రీనివాస్ పర్యవేక్షించారు తూప్రాన్ సిఐ రంగా కృష్ణ ఎస్సైలు గంగారాజు చైతన్య రెడ్డి సందీప్ రెడ్డి పోలీస్ సిబ్బంది భారీగా పాల్గొన్నారు

# ఘనంగా వర్గల్ మండలంలో సంతు శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు.**

**గజ్వేల్, వర్గల్ ఫిబ్రవరి 15 (ప్రజాస్వరం):**

బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని బీజేపీ మండల అధ్యక్షులు బొలిపల్లి తిరుపతి రెడ్డి, సర్పంచ్ కుక్కల రామాంజనేయులు అన్నారు. ఆదివారం వర్గల్ మండలంలోని సీతారాంపల్లి లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారన్నారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేసారాన్నారు. సీతారాంపల్లి నుండి గౌరారం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యూత్ తదితరులు పాల్గొన్నారు



# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గోలి మమత సంతోష్

**గజ్వేల్, 16 ఫిబ్రవరి (ప్రజాస్వరం) :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌గా గోలి మమత సంతోష్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం గోలి మమత సంతోష్ మాట్లాడుతూ తన గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన 2వ వార్డు ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వార్డులోని సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యత అని, ప్రజలకు



ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆమె హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తానని, తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మెదక్ వైస్ చైర్మన్ గా మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ ఎన్నిక....

**మెదక్ ఫిబ్రవరి 16 (ప్రజా స్వరం)**

మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 15 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ పోటీ చేసి గెలుపొందారు. ఈ నేపథ్యంలో మెదక్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించగా మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ మెదక్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నరేష్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైనందుకు మెదక్ ప్రెస్ క్లబ్ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.







# రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం

**జవహర్ నగర్, ఫిబ్రవరి 16, (ప్రజాస్వరం):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ ,అంబేద్కర్ నగర్ లో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి శ్రీ శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామంతపూర్ తండాలో ఉత్సాహంగా క్రీడా పోటీలు

**మాసాయిపేట ఫిబ్రవరి 16 ప్రజాస్వరం**


సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని రామంతపూర్ తండాలో క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ కేతావత్ చందర్ నాయక్ ఈ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. తండాలోని యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధనతో పాటు, యువతలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజునాయక్ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు



# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన తుప్రాన్ నూతన పాలకవర్గ సభ్యులు

**తూప్రాన్ ఫిబ్రవరి 16 (ప్రజా స్వరం)**

తూప్రాన్ మున్సిపల్ నూతన పాలకవర్గం సోమవారం రోజు మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ను కలసి కృతజ్ఞతలు తెలిపారు చైర్మన్ బొంది రజని రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా రెడ్డి కాశిరెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో నూతన పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు తినిపించి శాలువాలతో సన్మానించారు అభినందనలు తెలిపిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఈ కార్యక్రమంలో చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి పాలకవర్గ సభ్యులు భైరం సత్యలింగం జైపాల్ రాథోడ్ బొడ్డు రాధ కుమారి శ్రీనివాస్ అయిలేష్ యాదవ్ లక్ష్మి చెలిమల రాములు బి ఆర్ ఎస్ నాయకులు గొర్రె వెంకట్ రెడ్డి బాబుల్ రెడ్డి వేణు గోపాల్ రెడ్డి ఉమా శంకర్ వెంకట్ గౌడ్ ప్రవీణ్ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# కార్యకర్త కూతురు పెళ్ళికి ఆర్ధిక సహాయం...

- **కార్యకర్త కుటుంబానికి ఆర్ధిక సహాయంచేస్తున్న మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు**

**గజ్వేల్, వర్గల్ ఫిబ్రవరి 16 (ప్రజాస్వరం)**

బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్ అండగా నిలిచారు. బిఆరెస్ కార్యకర్త కోటూరి జానయ్య కూతురు పెళ్ళికి రూ.60 వేల ఆర్ధిక సహాయం అందించి గ్రామ ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు.సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మీనాజీపేట గ్రామంనికి చెందిన జానయ్య దంపతులకు ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉండగా పెద్ద కూతురు వివాహం చేసాడు. ఈ నెల 22 తేదీ ఆదివారం రోజున రెండవ కూతురు పెళ్లి ఉందని తెలుసుకొని వారికీ 60 వేల రూపాయల ఆర్ధిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మీనాజీపేట మాజీ సర్పంచ్ సత్యం యాదవ్,బిఆరెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెంటగౌడ్, కుమార్ యాదవ్,ఆంజనేయులు,భాస్కర్ గౌడ్, వెంకటేష్ గౌడ్,సురేష్, ప్రభాకర్, మధు, సంజీవ్,నాగరాజ్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు





# వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా గడ్డం అనన్య

**వికారాబాద్ ,ప్రజా స్వరం:**

వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా అనన్య ఏకగ్రీవంగా ఎన్నికై,ప్రమాణస్వీకారం చేసి,పదవీ బాధ్యతలు స్వీకరించారు. 17వ వార్డు కౌన్సిలర్, గడ్డం అనన్య. (వికారాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె ) కావడం గమనార్హం. ముందుగా నూతనంగా ఎన్నికైన 34 మంది వార్డు కౌన్సిలర్లతో ఇంచార్జి ఎన్నికల అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వైస్ చైర్మన్ గా 10వ వార్డు కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డి ని కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. ఎక్స్ అఫీషియో మెంబర్ హోదాలో సమావేశానికి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.శుభాకాంక్షలు తెలిపారు

# వికారాబాద్ జిల్లా లో నాలుగు మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ చైర్మన్లు

- **ప్రశాంతంగా పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమాలు**
- **వికారాబాద్ లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్, ప్రజా స్వరం:**

వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ అభ్యర్థులు ప్రమాణ స్వీకారం చేశారు. వికారాబాద్, తాండూరు,పరిగి, కొడంగల్ నాలుగు మున్సిపల్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. చైర్ పర్సన్/వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. వికారాబాద్ మున్సిపల్ సమావేశానికి అదనపు కలెక్టర్ సుధీర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, కొడంగల్ మున్సిపాలిటీకి అదనపు కలెక్టర్ రాజేశ్వరి,తాండూర్ మున్సిపాలిటీ కి డి ఆర్ ఓ మంగీ లాల్, పరిగి మున్సిపాలిటీ కి ఆర్ డి ఓ వాసు చంద్ర బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన ఎమ్మెల్యేలు సైతం స్పెషల్ మీటింగ్ లకు చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు.

మధ్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వికారాబాద్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం అనన్య ను బలపర్చారు. దీంతో అధికారులు చేతులెత్తే విధానం ద్వారా ఎన్నిక జరిపించారు. ప్రిసైడింగ్ అధికారి ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి క్షేత్రస్థాయిలో స్వీయ పర్యవేక్షణ జరుపుతూ, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను జరిపించారు.

ఇదే తరహాలో కొడంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్ ఎం ప్రశాంత్ కుమార్,వైస్ చైర్ పర్సన్ గా మూడవత్ శంకర్,, పరిగి లో మున్సిపల్ చైర్ పర్సన్ గా కుడుముల రజిత , వైస్ చైర్ పర్సన్ గా హనుమంతు, తాండూర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా పట్లోళ్ల నీరజ,వైస్ చైర్ పర్సన్ గా అబ్దుల్ రాజాక్ లను ఎన్నుకున్నారు. చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. వికారాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద పోలీసు అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు.






## దుబ్బాక మున్సిపల్ పై ఎగిరిన బీఆర్ఎస్ జండా..!

- **మున్సిపల్ చైర్మన్ గా " సంగీత "**
- **వైస్ చైర్మన్ గా " సులోచన "**
- **మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తాం..**

**దుబ్బాక, ఫిబ్రవరి 16 (ప్రజా స్వరం) :**

రెండో సాధారణ ఎన్నికల్లో భాగంగా దుబ్బాక మున్సిపల్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగిరింది. దుబ్బాక మున్సిపల్ పరిధిలో 20 వార్డులకు గాను బిఆర్ఎస్ అధిక స్థానాలు గెలుపొందగా, 4 వార్డులు కాంగ్రెస్, 2 వార్డులు బిజెపి, పలు స్వతంత్ర అభ్యర్థులు కౌన్సిలర్లుగా గెలుపొందారు. 19వ వార్డులో గెలుపొందిన బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీరామ్ సంగీత రవీందర్ చైర్మన్ గా 15 మంది కౌన్సిలర్ల మద్దతుతో గెలుపొందారు. వైస్ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ 13 వార్డులో పోటీచేసి గెలిచిన ఆస సులోచన స్వామి సభ్యుల మద్దతుతో గెలుపొందారు. సోమవారం మొదటిగా కౌన్సిలర్ గా గెలిచిన 20 మందిని ఆర్డీవో సదానంద్, తాసిల్దార్ సంజీవ్, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమారులు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం సభ్యుల మద్దతుతో గెలిచిన శ్రీరామ్ సంగీత ను చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా అస సులోచన స్వామిల తో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ శ్రీరామ్ సంగీత మాట్లాడుతూ... తనపై నమ్మకంతో చైర్మన్ గా గెలిపించినందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. దుబ్బాక మున్సిపల్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. దుబ్బాక మున్సిపల్ ఓటర్లకు రుణపడి ఉంటామని వారన్నారు.



## సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ సొంత ఖర్చులతో గుంతల రోడ్డుకు మరమ్మాతులు

**గజ్వేల్ నియోజకవర్గం పతినిధి (ప్రజా స్వరం)**

మహా శివరాత్రి పురస్కరించుకొని జగదేవపూర్ మండల కేంద్రంలోని అతి పురాతన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి ఉత్సవం జాతరకు కొరకు వెళ్లే భక్తులకు ఇబ్బందిగా ఉన్నా రోడ్డు గుంతలుగా ఉన్నా రోడ్డును గ్రామ పంచాయతీ లో నిధులు లేకున్నా సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ తన సొంత ఖర్చులతో రోడ్డుకు గుంతలుగా ఉన్నా రోడ్డు కు మొరం పోసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని మొరం పోసి మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల కేంద్రంలో వెలసిన అతి పురాతన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ ఉత్సవం జాతరకు తరలి వచ్చే భక్తులకు భక్తులు కోరిన కోరికలు తీర్చే మహిమగల భగవంతుడు శివ రాత్రి ఉపవాసాలు ఉన్నా భక్తులు దేవాలయం దగ్గర జగరాలు చేస్తే పుణ్యమని స్వామి కృషి వల్ల అష్ట ఆయురారోగ్యాలు సిద్ధించి సుఖసంతోషాలతో వర్ధిలలాని పేర్కొన్నారు ఈ ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మచ్చ గణేష్ వార్డు నెంబర్లు బచ్చలి భాస్కర్ రాంచంద్రం గ్రామ యూత్ అధ్యక్షుడు పనుగట్ల గణేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోమేశ్వర స్వామికి బండ్ల ఊరేగింపు....

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 16 (ప్రజా స్వరం)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయ 55వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు, వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా నేడు రెండవ రోజు స్వామివారికి బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు, స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ స్వామివారికి దండకం వేసి బండ్ల ఊరేగింపు ప్రారంభించారు, బండ్ల ఊరేగింపులో ట్రాక్టర్కు బండిని కట్టి ఊరేగింపులో పాల్గొన్న బండి ఎంతో ఆకర్షణగా నిలిచింది, సర్పంచ్ చంద్రశేఖర్ ఉత్సవాలలో బండ్ల ఊరేగింపులో చిందులు వేయడంతో యువకులలో మరింత ఉత్సాహం రెట్టింపు అయ్యింది,ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం 55వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నాలుగు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని నేడు స్వామివారికి ఎడ్లబండ్ల ఊరేగింపు తో పాటు ట్రాక్టర్లను కూడా ఊరేగింపు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు స్వామి వారి కృప కటాక్షాలు ఈ ప్రాంత ప్రజల తోపాటు పరిసర ప్రాంత ప్రజలపై ఉండాలని ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ ఉపసర్పంచ్ ప్రసాద్, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, తో పాటు మాజీ సర్పంచ్ లు శ్రీమాన్ రెడ్డి రామకృష్ణయ్య, కుమార్ గౌడ్, రాజు రెడ్డి, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరు పాల్గొన్నారు





## గాంధీ ఆసుపత్రి ఆవరణలో నిరాశ్రయుల దుర్భర జీవితం...

- **పోలీసుల మానవతా చొరవతో అనాధశ్రమాలకు తరలింపు**

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజా స్వరం) :**

గాంధీ ఆసుపత్రి ఆవరణలో ఆశ్రయం లేక జీవనం సాగిస్తున్న నిరాశ్రయుల జీవితాలు గుండెల్ని పిండేసే దృశ్యాలుగా మారుతున్నాయి. ఎవరి ఆదరణ లేక, కనీస సౌకర్యాలు లేక కొందరు ఫుట్‌పాత్‌లనే ఇంటిగా మార్చుకుని రోజులు గడుపుతున్నారు. అన్నదానాల కోసం చేరిన వారు, కాలక్రమేణా అక్కడే జీవితం గడపాల్సిన పరిస్థితికి చేరుకున్నారు.అనారోగ్యంతో బాధపడుతున్నా చూసుకునే వారు లేక చాలామంది నిశ్శబ్దంగా కష్టాలు భరిస్తున్నారు. ఆరోగ్యం క్షీణించి కొందరు మరణించినా.. వారి గురించి అడిగే వారే లేకపోవడం హృదయ విదారకంగా మారింది. కుటుంబం, బంధువులు ఎక్కడో తెలియక పోవడంతో వారి కథలు అక్కడే ముగుస్తున్నాయి.ఈ పరిస్థితిని గమనించిన పోలీసులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిరాశ్రయులను అనాధాశ్రమాలకు తరలిస్తూ వారికి కొత్త జీవితం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. యాచకులను గుర్తించిన పోలీసులు అంబులెన్స్ నిర్వాహకుడు శ్రీనివాస్ గుప్తా,స్థానికుల సహకారంతో వారిని తీసుకెళ్ళి అనాధాశ్రమంలో చేర్పించడం వారి జీవితంలో కొత్త ఆశలు నింపుతోంది. ఆశ్రయం, ఆప్యాయత, ఆదరణ కోసం ఎదురు చూస్తున్న ఈ జీవితాలకు సమాజం చేయూత ఇవ్వాలన్న సందేశాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది.



**అనాధశ్రమానికి ఇద్దరి తరలింపు:**

గాంధీ ఆసుపత్రి ఆవరణలోని ఇద్దరు యాచకులను సోమవారం గుర్తించిన పోలీసులు వీరిని సిటీలోని అనాధశ్రమానికి తరలించారు. చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి సూచనలతో లాలాగూడ సబ్ఇన్స్పెక్టర్ కే.మమత ప్రత్యేక చొరవ తీసుకొని రియల్ వివేక్ ఫౌండేషన్ నిర్వాహకుడు అంబులెన్స్ శ్రీనివాస్ గుప్తా సహకారంతో ఇద్దరి యాచకులను ప్రత్యేక వాహనంలో అనాధశ్రమానికి తీసుకెళ్ళి, అక్కడ అడ్మిట్ చేశారు.

## దుబ్బాక ప్రజల ఋణం తీర్చుకోలేనిది..!



- **కెసిఆర్ చేసిన పనులు ప్రజల గుండెల్లో నిలిచి పోయాయి**
- **అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతాం**
- **ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక, ఫిబ్రవరి 16 (ప్రజా స్వరం) :**

అధికారంలో లేకున్నా కష్ట కాలంలో దుబ్బాక పట్టణ ప్రజలు మున్సిపోల్స్ లో బి ఆర్ ఎస్ పార్టీకి అండగా నిలిచారని, వారి ఋణం తీర్చుకోలేనిదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దుబ్బాక మున్సిపాలిటీలో బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన చైర్మన్ గా శ్రీ రాం సంగీత రవీందర్, వైస్ చైర్మన్ గా అస సులోచన స్వామిలు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వార్డు సభ్యులను సైతం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దుబ్బాక ఎన్నికల్లో విజయానికి సహకారం అందించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీశ్ రావు, వార్డు ఇంచార్జిలకు, ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అధికారం లో లేకున్నా కెసిఆర్ చేసిన పనులు ప్రజల గుండెల్లో నిలిచి పోయాయాని మున్సిపోల్స్ లో నిరూపించడం జరిగిందన్నారు. ఎన్నికలు అయిపోయాయని, రాజకీయాలు పక్కన పెట్టి దుబ్బాక పట్టణ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. తమకు చైర్మన్, వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కౌన్సిలర్లకు, ఓటర్లకు శ్రీ రాం సంగీత రవీందర్, అస సులోచన స్వామిలు కృతజ్ఞతలు తెలిపారు. దుబ్బాక పట్టణాభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐదు పీఠాలు హస్తం వశం

**మొదటిపేజీ తరువాయి**

ఎన్నికయ్యారు. అదేవిధంగా మంచిర్యాలలో 60 డివిజన్లకు గానూ ఏకంగా 44 స్థానాల్లో విజయం సాధించి ఏకపక్షంగా మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. ఇక్కడ మేయర్‌గా ధర్ని మధు, డిప్యూటీ మేయర్‌గా రమ్య బాధ్యతలు చేపట్టనున్నారు. రామగుండంలో కూడా కాంగ్రెస్ గాలి బలంగా వీచింది, 38 స్థానాల్లో గెలిచి మహంకాళి స్వామిని మేయర్‌గా, ఎల్లయ్యను డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకున్నారు.

మహబూబ్‌నగర్ కార్పొరేషన్ విషయానికి వస్తే, కాంగ్రెస్ పార్టీ 29 స్థానాలను గెలుచుకుని సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన గుముల మమతను మేయర్‌గా ఎంపిక చేసింది. ఇక్కడ డిప్యూటీ మేయర్‌గా మారేపల్లి సురేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. అయితే నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నిక ఆసక్తికర మలుపులు తిరిగింది. అక్కడ బీజేపీ 28 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ఎంఐఎం పార్టీతో జతకట్టింది. కేవలం 17 స్థానాలు ఉన్నప్పటికీ ఎంఐఎం మద్దతుతో మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. దీంతో నిజామాబాద్ మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా ఎంఐఎంకు చెందిన సల్మా తహసీన్ ఎన్నికయ్యారు.

కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యూహాత్మక ఎత్తుగడలతో ఇక్కడ కాషాయ జెండా ఎగిరింది. బీజేపీకి 30 స్థానాలు ఉండగా, స్వతంత్రులు మరియు ఇతర పార్టీల మద్దతుతో మొత్తం 34 మంది సభ్యుల బలాన్ని నిరూపించుకుని మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. మేయర్‌గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 21 ఓట్లు మాత్రమే రాగా, బీఆర్ఎస్ సభ్యులు తటస్థంగా ఉండిపోవడం గమనార్హం. ఈ గెలుపు బండి సంజయ్ రాజకీయ బలానికి నిదర్శనంగా నిలిచింది.

మరోవైపు కొత్తగూడెం కార్పొరేషన్‌లో వామపక్షాల ఉనికి చాటుకుంది. మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మారిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లోనే సీపీఐ తన సత్తా చాటింది. కాంగ్రెస్ పార్టీతో కుదుర్చుకున్న పొత్తులో భాగంగా ఇక్కడ మేయర్ పదవిని సీపీఐ దక్కించుకుంది. సీపీఐకి చెందిన మూడ్ గణేశ్ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా, కాంగ్రెస్‌కు చెందిన లలితకుమారి డిప్యూటీ మేయర్ పదవిని చేపట్టారు. ఇలా మొత్తంగా చూస్తే తెలంగాణ పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ అధికారాన్ని సుస్థిరం చేసుకోగా, బీజేపీ బలమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నట్లు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

తెలంగాణలోని 116 మున్సిపాలిటీల్లో నేడు జరిగిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠను రేకెత్తించాయి. మెజారిటీ మున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన పట్టును నిరూపించుకోగా, ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ మరియు కరీంనగర్ జిల్లాల్లోని కొన్ని కీలక పట్టణాల్లో బీజేపీ ఛైర్మన్ పీఠాలను కైవసం చేసుకుంది. చాలా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు తమకు ఉన్న స్పష్టమైన మెజారిటీతో పాటు ఎక్స్‌అఫీషియో సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎంపీల మద్దతుతో సునాయాసంగా పీఠాలను దక్కించుకున్నారు. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ జిల్లాలైన నల్గొండ, ఖమ్మం మరియు మహబూబ్‌నగర్‌లలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపించింది.

అయితే, కొన్ని మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడటంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోయాయి. అటువంటి చోట్ల స్వతంత్ర అభ్యర్థులు మరియు బీఆర్ఎస్ నుంచి గెలిచిన కౌన్సిలర్లు నిర్ణయాత్మక శక్తిగా మారారు. కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా స్వతంత్రులను తమ వైపు తిప్పుకోవడంలో విజయం సాధించింది. గతంలో బీఆర్ఎస్ కంచుకోటలుగా ఉన్న పలు మున్సిపాలిటీల్లో ఈసారి ఆ పార్టీకి ఛైర్మన్ పీఠాలు దక్కకపోవడం గమనార్హం. చాలా చోట్ల బీఆర్ఎస్ కౌన్సిలర్లు పార్టీ విప్‌ను ధిక్కరించి కాంగ్రెస్ లేదా బీజేపీ అభ్యర్థులకు మద్దతు తెలపడం ఆయా పార్టీల అధిష్టానాలకు షాక్ ఇచ్చింది. ఉత్తర తెలంగాణలోని మున్సిపాలిటీల్లో బీజేపీ గణనీయమైన ఫలితాలను సాధించింది. పట్టణ ఓటర్లు ఈసారి కాషాయ పార్టీ వైపు మొగ్గు చూపడంతో కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లోని పలు పురపాలికల్లో బీజేపీ అభ్యర్థులు ఛైర్మన్లుగా బాధ్యతలు చేపట్టారు. పశ్చిమ తెలంగాణలో ఎంఐఎం తన బలాన్ని నిలబెట్టుకుంటూ కొన్ని చోట్ల కాంగ్రెస్‌తో, మరికొన్ని చోట్ల బీఆర్ఎస్‌తో అవగాహనకు వచ్చి వైస్ ఛైర్మన్ పదవులను పొందింది. మొత్తానికి ఈ ఎన్నికలు రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రాన్ని ప్రతిబింబించాయి, ఇక్కడ కాంగ్రెస్ తన అధికారాన్ని క్షేత్రస్థాయికి విస్తరించుకోగా, బీజేపీ బలమైన పోటీదారుగా ఎదిగింది.



# మధిరను మోడల్ సిటీగా మారుస్తాం..

**మొదటిపేజీ తరువాయి**

భట్టి విక్రమార్క మాట్లాడుతూ... తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీల్లో దాదాపు 90కి పైగా మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇది ప్రజలు ప్రజా ప్రభుత్వంపై చూపిన అపార నమ్మకానికి, పారదర్శక పాలనకు, అభివృద్ధిసంక్షేమ పథకాలకు లభించిన బలమైన ఆమోదం."రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ మున్సిపల్ ఎన్నికల విజయం".కాంగ్రెస్‌ను కేవలం గ్రామీణ పార్టీగా చిత్రీకరించి బురదజల్లిన వారికి ఈ ఫలితాలు బలమైన సమాధానం. రాష్ట్రవ్యాప్తంగా 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ సొంతం చేసుకోవడం చారిత్రాత్మక విజయం. అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారు, విజయం అందించిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు .ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సారథ్యంలో గత రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమం సమతూకంతో ముందుకు సాగుతున్నాయి, అర్బన్ సెంటర్లను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం.

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదు,ప్రపంచలో అభివృద్ధి చెందిన దేశాలతోనే. 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా తెలంగాణను గ్లోబల్ హబ్ గా మారుస్తాం. ఉద్యోగాల సృష్టి, పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామికీకరణ ద్వారా భారీ ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మున్సిపల్ శాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ "ప్యూర్ క్యూర్ రేర్ల విధానంతో పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారు. ఇది మున్సిపల్ పరిపాలనలో జవాబుదారీతనం పెంచడం, పౌరులకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యం.ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా అమలు చేస్తాం.ఈ సమావేశంలో గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర్ రావు, డాక్టర్ రామనాథం, మున్సిపల్ ఛైర్మన్ సామినేని సుజాత, వైస్ ఛైర్మన్ కోన దని కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ తదితరులు, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మధిరలోని క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రజా అభివృద్ధి, పారదర్శక పాలన, సమిష్టి నాయకత్వం లక్ష్యాలతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యాచరణలోకి తీసుకువచ్చి, ప్రతి కుటుంబం జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పనిచేయడం నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమన్నారు. రాజకీయ పదవులు సేవకు అవకాశాలేనని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతను కౌన్సిలర్లు సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని నెలకొల్పాలి.కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలకు అనుగుణంగా క్రమశిక్షణ, పారదర్శకత, సమన్వయంతో పనిచేస్తూ మధిర పట్టణాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాలి. వ్యక్తిగత అభిప్రాయాలకు తావులేకుండా పట్టణ సమగ్రాభివృద్ధినే పరమావధిగా భావించి సమిష్టి నిర్ణయాలతో ముందుకు సాగాలి. మున్సిపల్ ఛైర్మన్ ఎంపికపై పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ ఛైర్మన్ అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటిస్తారు. ఎంపికలో అర్హత, నిబద్ధత, సేవాభావానికి ప్రాధాన్యం ఉంటుంది. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా పార్టీ నిర్ణయాల అమలు, కౌన్సిలర్ల సమన్వయానికి కోన ధని కుమార్ గారిని విప్‌గా నియమిస్తున్నాం. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను అభినందిస్తూ, పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు.

**ముఖ్యమంత్రి నాయకత్వాన్ని ప్రశంసిస్తూ**

భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వాన్ని కొనియాడుతూ, పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వ వంతు కృషిని గుర్తుచేశారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో పట్టణ కేంద్రాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా సాగాయి. ప్రజల గుండెల్లో ప్రభుత్వపై విశ్వాసం పెంచేలా పనిచేశారు" అని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భవిష్యత్తులో చేపట్టనున్న ప్రణాళికలను కూడా వివరించారు. ఆయన చెప్పారు, "2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం. దీని కోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగాల సృష్టి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. మధిర నియోజకవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక 'డెవలప్మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేస్తాం. 'నో పాలిటిక్స్...ఓన్లీ డెవలప్మెంట్' అనే నినాదంతో మేము ముందుకు సాగుతాం" అని ఆయన తెలిపారు.

**నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు**

డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ, "ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులు, కార్యకర్తలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. వారివల్లే మనం పట్టణాల్లో ఘన విజయాన్ని సాధించగలిగాం. ప్రజల సహకారం, పార్టీ సభ్యుల కృషి, కార్యకర్తల అంకితభావం వల్లే ఈ ఫలితాలు వచ్చాయి" అని అన్నారు. భట్టి విక్రమార్క ఈ అవకాశం వినియోగించి, మున్సిపల్ సెంటర్లలో అభివృద్ధి ప్రాధాన్యతను మరల గుర్తుచేశారు. "ఎన్నికలు పూర్తయిన తర్వాత రాజకీయాలు పక్కన పెట్టి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, స్వచ్ఛత, నీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, విద్యా, ఆరోగ్య కార్యకలాపాలపై కేంద్రీకృతమవ్వాలి. ప్రజలకు ఈ అన్ని సౌకర్యాలు సమయానుకూలంగా అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని స్పష్టం చేశారు.

**పట్టణ కేంద్రాల గరిష్ట విజయం**

ఈ ఎన్నికల్లో ఖమ్మం, మహబూబ్‌నగర్, జగిత్యాల, కరీంనగర్ వంటి ప్రధాన పట్టణ కేంద్రాల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం పార్టీ స్థిరత్వాన్ని, ప్రజల విశ్వాసాన్ని చూపుతోంది.



భట్టి విక్రమార్క చెప్పారు, "ప్రజలు తమ ఆధిక్యత ద్వారా కాంగ్రెస్ కేవలం గ్రామీణం కాదని, పట్టణ కేంద్రాల్లోనూ బలంగా ఉందని చూపించారు. ఇది పార్టీకి ఒక ప్రోత్సాహం, మున్సిపల్ స్థాయి పరిపాలనలో కొత్త పాఠం" అని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ, "ప్రజల విశ్వాసం మాకు ప్రతి దిశలో ప్రేరణగా ఉంది. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం ద్వారా ప్రజల ఆచరణలో ఉన్న నమ్మకాన్ని నిలుపుకోవాలి. ప్రతి మున్సిపాలిటీ, పట్టణ కేంద్రం అభివృద్ధి కోసం ప్రత్యేక ఫోకస్ ఉండాలి. సాంకేతికత, పారిశ్రామిక పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాల ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తాం" అని తెలిపారు.

**మున్సిపల్ స్థాయిలో కొత్త మోడల్**

డిప్యూటీ సీఎం ప్రణాళిక ప్రకారం, మధిర నియోజకవర్గం ప్రత్యేక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దబడుతుంది. ఇది తర్వాతి ఏడాదుల్లో మోడల్ పట్టణం అవుతుంది. భట్టి విక్రమార్క స్పష్టం చేశారు, "పట్టణ కేంద్రాల్లో ప్రభుత్వ పథకాలు, మౌలిక వసతులు ప్రజలకు నేరుగా చేరేలా పరిశీలనలు, ఫాలోఅప్, సమీక్షలు జరుగుతాయి. ఎలాంటి అవినీతి, మిష్యనరీ లోపాలు నివారించేందుకు కఠిన నియంత్రణలు ఉంటాయి" అని తెలిపారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం, పట్టణ కేంద్రాల్లో పార్టీ స్థిరత్వాన్ని, ప్రజల విశ్వాసాన్ని మరల ధృవీకరించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షంతో తెలిపారు, భవిష్యత్తులో అభివృద్ధి, పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల ఏర్పాటు, ఉద్యోగ అవకాశాల సృష్టి మీద ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా ప్రజలతో ఇచ్చిన హామీలను పాటిస్తామన్నారు.

# దేశవ్యాప్తంగా సీసీటీవీ నెట్‌వర్క్

- **కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళిక**
- **మార్చి 31 నాటికి నక్సలిజానికి ముగింపు**
- **కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి**
- **నూతన జాతీయ భద్రతా నిర్మాణం**
- **80 శాతం తగ్గిన మావోయిస్టుల హింస**
- **2029 నాటికి అదుపులోకి భద్రతా సమస్యలను**
- **ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ వేడుకలు**
- **ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన అమిత్ షా**


**న్యూ ఢిల్లీ, (ప్రజాస్వరం):**

దేశంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళికతో ముందుకు వస్తోంది. దేశవ్యాప్తంగా ఒక సమగ్ర సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. అన్ని రాష్ట్రాలను అనుసంధానించే ఈ నిఘా వ్యవస్థ ద్వారా డ్రగ్స్ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని ఆయన తెలిపారు. అదే సమయంలో, దశాబ్దాలుగా దేశాన్ని కలవరపెడుతున్న నక్సలిజం సమస్యకు ఈ ఏడాది మార్చి 31 నాటికి శాశ్వతంగా ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అమిత్ షా, దేశ అంతర్గత భద్రతపై కేంద్రం చేపడుతున్న చర్యలను వివరించారు.

ఆయన మాట్లాడుతూ, "కొద్ది నెలల్లోనే ఒక కొత్త జాతీయ భద్రతా నిర్మాణాన్ని రూపొందిస్తాం. దీని ప్రధాన లక్ష్యం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడం. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏర్పాటు చేసే సీసీటీవీ కెమెరాలను ఒకే నెట్‌వర్క్‌లో కలుపుతాం. వీటిని పర్యవేక్షించేందుకు ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు.

ఈ నిఘా వ్యవస్థకు చట్టపరమైన రక్షణ కూడా కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, అనుమానాస్పద కదలికలను వెంటనే గుర్తించేలా సాంకేతిక వ్యవస్థలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక బృందాలు పనిచేస్తాయని తెలిపారు. యువతను నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాల వ్యసనాన్ని అరికట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉందని స్పష్టం చేశారు. సరిహద్దు భద్రతపై కూడా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని అమిత్ షా చెప్పారు. దేశంలోని ప్రతి భూ సరిహద్దును మరింత బలపరచే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫెన్సింగ్, ఆధునిక పరికరాలు, నిఘా సాంకేతికతలను అప్‌గ్రేడ్ చేయనున్నామని చెప్పారు. సరిహద్దు భద్రతా దళాల మధ్య సమన్వయాన్ని పెంచి చొరబాట్లను పూర్తిగా అరికట్టేలా చర్యలు చేపడతామని వెల్లడించారు. అక్రమ ప్రవేశాలకు ఇకపై ఆస్కారం ఉండదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

నక్సలిజం సమస్యపై కూడా అమిత్ షా స్పష్టమైన గడువు విధించారు. ఒకప్పుడు 11 రాష్ట్రాలకు విస్తరించిన మావోయిస్టు హింస ఇప్పుడు చాలా వరకు తగ్గిందని తెలిపారు. భద్రతా దళాల కృషితో ప్రభావిత ప్రాంతాలు క్రమంగా సాధారణ పరిస్థితులకు చేరుకుంటున్నాయని చెప్పారు. "మార్చి 31, 2026 నాటికి దేశంలో మావోయిస్టు హింసను పూర్తిగా నిర్మూలిస్తాం. ఇది మన భద్రతా దళాలకు ఒక పెద్ద విజయం అవుతుంది" అని పేర్కొన్నారు. గత పన్నెండు సంవత్సరాల కాలాన్ని దేశ అంతర్గత భద్రతా చరిత్రలో స్వర్ణయుగంగా ఆయన అభివర్ణించారు. 2014కు ముందు దేశాన్ని కశ్మీర్ సమస్య, ఈశాన్య రాష్ట్రాల్లో అశాంతి, నక్సలిజం వంటి మూడు ప్రధాన సవాళ్లు వేధించేవని గుర్తుచేశారు. ఈ సమస్యలు మూడు నుంచి నాలుగు దశాబ్దాలుగా దేశాన్ని ఇబ్బంది పెట్టాయని చెప్పారు. అయితే గత కొన్నేళ్లలో పరిస్థితులు గణనీయంగా మారాయని పేర్కొన్నారు.



కశ్మీర్‌లో జరిగిన రాజ్యాంగ మార్పుల తర్వాత అక్కడి పరిస్థితుల్లో పెద్ద మార్పు వచ్చిందని ఆయన చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల్లో కూడా శాంతి స్థాపన దిశగా కేంద్రం తీసుకున్న చర్యలు ఫలితాలిస్తున్నాయని తెలిపారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో హింస 80 శాతం వరకు తగ్గిందని వివరించారు. త్వరలోనే ఈ మూడు ప్రాంతాలు పూర్తిగా హింస రహిత ప్రాంతాలుగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల్లో 10 వేల మందికి పైగా యువకులు ఆయుధాలు విడిచి ప్రధాన ప్రవాహంలోకి వచ్చారని అమిత్ షా వెల్లడించారు. 20కు పైగా శాంతి ఒప్పందాల ద్వారా ఆ ప్రాంతంలో ప్రశాంతత నెలకొల్పగలిగామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు.

బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో తీసుకువచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై కూడా హోంమంత్రి మాట్లాడారు. ఈ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంపై హోం శాఖ దృష్టి పెట్టిందని తెలిపారు. పోలీసులకు, దర్యాప్తు సంస్థలకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఆధునిక పరికరాలు, సాంకేతిక సదుపాయాలు అందించి దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. న్యాయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఢిల్లీ పోలీసుల సేవలను కూడా అమిత్ షా కొనియాడారు. దేశ రాజధాని భద్రతలో వారు చూపుతున్న కృషి ప్రశంసనీయమని చెప్పారు. క్లిష్టమైన కేసులను ఛేదించడంలో వారి నైపుణ్యం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. పార్లమెంట్ దాడి వంటి కీలక ఘటనల్లోనూ, ఇతర సున్నితమైన కేసుల్లోనూ వారు సమర్థంగా వ్యవహరించారని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం పనిచేస్తున్న ప్రతి పోలీసు సిబ్బందికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని చెప్పారు.

దేశం ఎదుర్కొంటున్న భద్రతా సవాళ్లను సమన్వయంతో ఎదుర్కొంటామని అమిత్ షా అన్నారు. 2029 నాటికి అన్ని ప్రధాన భద్రతా సమస్యలను పూర్తిగా అదుపులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే దేశ భద్రత మరింత బలపడుతుందని అన్నారు. దేశ భద్రతను బలోపేతం చేయడం, డ్రగ్స్ మాఫియాను అరికట్టడం, నక్సలిజానికి ముగింపు పలకడం, సరిహద్దులను కట్టుదిట్టం చేయడం వంటి లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. యువత భవిష్యత్తును కాపాడడం, శాంతి భద్రతలను స్థిరపరచడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే సీసీటీవీ నెట్‌వర్క్, ఆధునిక నిఘా వ్యవస్థలు, కఠిన చట్టాల అమలు ద్వారా అంతర్గత భద్రత మరింత బలపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# మూడో వార్డు మెంబర్ బాలి కనకరత్నం ఆధ్వర్యంలో నూతన పైప్ లైన్ నిర్మాణం

**బూర్గంపాడు,ఫిబ్రవరి 16(ప్రజాస్వరం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మూడో వార్డులో ఉన్నటువంటి బస్వప్ప క్యాంపు ఏరియాలో గతంలో ఉన్న పైపులైను పగిలి ప్రజలకు నీరు అందట్లేదని 3వ వార్డ్ మెంబరు బాలి కనకరత్నం శ్రీహరికి తెలియజేసిన వెంటనే ఇట్టి విషయాన్ని గ్రామ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ తెలియపరిచిన వెంటనే స్పందించి నిధులు కేటాయించి నూతన పైపులైను మూడో వార్డ్ మెంబర్ బాలి కనకరత్నం ఆధ్వర్యంలో నిర్మాణం పనులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వార్డ్ మెంబర్‌ను మరియు గ్రామ సర్పంచ్ను పలువురు అభినందించారు సమస్యలు తెలిపిన వెంటనే స్పందించి ప్రజల వద్దకే పాలన కొనసాగిస్తున్నందుకు అభినందించిన పాలన చేస్తున్నారని అన్నారు ఇలాంటివారు నిరంతరం ప్రజల్లో ఉంటున్నందుకు సమస్యల పరిష్కారం కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతి వీధిలో ఎటువంటి మౌలిక వసతులు కల్పించాల్సి ఉన్న పాలకవర్గ సభ్యుల దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే గ్రామ పంచాయతీ సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ స్పందించి పనులు చేపట్టినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి,లక్ష్మీనారాయణ, జోజయ్య, టైర్ల కొట్టు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# భువనగిరి మైనార్టీ గురుకులంలో చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలని ఏరియా హాస్పిటల్ వద్ద ధర్నా

**వలిగొండ ఫిబ్రవరి 16(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలని బోనగిరి ఏరియా హాస్పిటల్ రోడ్డు మీద ధర్నా చేశారు అఖిలపక్షం నాయకులు తదనంతరం విద్యార్థి సంఘం నాయకులకు పోలీసులకు ఘర్షణ వాతావరణం నెలకొన్నది,, ప్రభుత్వం నుంచి రెండు కోట్ల ఎక్స్రేషియా, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, విద్యార్థి ఆకాష్ మృతికి కారకులైన అధికారులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్నవారు చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబ సభ్యులు,నకిరేకల్ మాజీ MLA చిరుమర్తి లింగయ్య, ఎంబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, భువనగిరి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు AV కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి ,సుభాష్,బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్,చిట్యాల మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ కూరెళ్ల లింగస్వామి, అజయ్,అంజూత్,ఆగు అశోక్,బండారి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సర్కార్ శుభవార్త

**మొదటిపేజీ తరువాయి**

జమ చేసే ప్రక్రియను ప్రారంభించింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ అందనుండగా, దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారు.

**బకాయిలకు పూర్తి స్థాయి క్లియరెన్స్**

ఖరీఫ్ సీజన్‌లో సన్న వడ్లు సాగు చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఇచ్చిన రైతులకు బోనస్ చెల్లింపులో కొంత ఆలస్యం జరిగింది. కొంత మొత్తం పెండింగ్‌లో ఉండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పెండింగ్ మొత్తాన్ని పూర్తిగా క్లియర్ చేయాలని నిర్ణయించింది.ఇప్పటికే నిధులు విడుదల కావడంతో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. జిల్లాల వారీగా జాబితాలను ఖరారు చేసి, ధృవీకరణ పూర్తైన ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు తమ బ్యాంక్ ఖాతాలను పరిశీలించుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు సన్న వడ్ల బోనస్‌గా మొత్తం రూ.1,939.58 కోట్లను చెల్లించినట్లు అధికారిక సమాచారం. సన్న బియ్యం సాగును ప్రోత్సహించడం, రైతులకు కనీస మద్దతు ధరకు అదనంగా గిట్టుబాటు ధర కల్పించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.

**సన్న వడ్ల సాగుకు ప్రోత్సాహం**

తెలంగాణలో సాధారణ ధాన్యంతో పాటు సన్న వడ్ల సాగును పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు అందిస్తోంది. మార్కెట్లో సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఉండటంతో రైతులు కూడా ఈ పంట వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే ఉత్పత్తి ఖర్చులు అధికంగా ఉండటంతో బోనస్ అవసరమని రైతులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో క్వింటల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడం రైతులకు కొంత మేర లాభదాయకమని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

**నేరుగా ఖాతాల్లో జమ**

బోనస్ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా, పూర్తిగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానంలో ఈ చెల్లింపులు జరుగుతున్నాయి. పారదర్శకత కోసం రైతుల వివరాలను కొనుగోలు కేంద్రాల వద్ద నమోదు చేసి, వాటిని డిజిటల్‌గా ధృవీకరించిన తర్వాతే నిధులు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఏవైనా సాంకేతిక సమస్యలు, ఖాతా వివరాల్లో పొరపాట్లు ఉంటే సంబంధిత పీఏసీఎస్ కేంద్రాలు, కొనుగోలు కేంద్రాలు లేదా సివిల్ సప్లైస్ శాఖను సంప్రదించాలని సూచించారు. బ్యాంక్ ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉండాలని కూడా అధికారులు స్పష్టం చేశారు.

**రైతు భరోసా నిధుల విడుదలకు సిద్ధం**

ఇదే సమయంలో రైతు భరోసా నిధుల విడుదలకు కూడా ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. మంగళవారం నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా సొమ్ము జమ చేయాలని నిర్ణయించింది. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే 69,39,548 మంది రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున రూ.8,744.13 కోట్లను ప్రభుత్వం అందించింది. దాదాపు 1,45,73,000 ఎకరాలకు ఈ నిధులు చేరాయి. యాసంగి సీజన్‌లోనూ దాదాపు 1.46 కోట్ల ఎకరాలకు రైతు భరోసా అందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.



ఇందుకోసం సుమారు రూ.9 వేల కోట్లను కేటాయించింది. నిధుల సమీకరణ పూర్తయిందని, విడతల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేసే ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి.

**సీఎం ఆదేశాలు – వేగవంతమైన చెల్లింపులు**

మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. రైతులకు ఆలస్యం లేకుండా సకాలంలో సాయం అందించడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. రైతు భరోసా చెల్లింపుల్లో ఎలాంటి అంతరాయం రాకుండా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ, ఆర్థిక శాఖల మధ్య సమన్వయం కల్పించినట్లు తెలుస్తోంది. డేటా పరిశీలన, భూ వివరాల ధృవీకరణ, అర్హుల జాబితా తుది రూపు దిద్దుకోవడం వంటి ప్రక్రియలు పూర్తయ్యాయి.

**కోతల ప్రచారానికి చెక్**

ఇటీవల రైతు భరోసా లబ్ధిదారుల సంఖ్యలో భారీ కోత ఉంటుందనే ప్రచారం జరిగింది. శాటిలైట్ సర్వే ఆధారంగా సాగు భూముల వివరాలను ప్రభుత్వం పరిశీలించినట్లు తెలిసింది. అయితే అర్హులైన రైతులకు నిధులు అందకుండా ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. భూ రికార్డులు, పంట వివరాలు సరిచూసి అర్హులైన వారందరికీ రైతు భరోసా అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. అర్హతలపై సందేహాలు ఉంటే స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం**

సన్న వడ్ల బోనస్, రైతు భరోసా నిధుల విడుదలతో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చలనం పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రైతులు సాగు పెట్టుబడులకు, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయడానికి ఈ నిధులు ఉపయోగపడతాయని చెబుతున్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఈ సాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

**రైతులకు సూచనలు**

నిధులు జమ అయిన తర్వాత రైతులు తమ బ్యాంక్ ఖాతాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఎలాంటి సమస్యలు ఎదురైతే సంబంధిత కొనుగోలు కేంద్రాలు, వ్యవసాయ శాఖ కార్యాలయాలు లేదా సివిల్ సప్లైస్ విభాగాన్ని సంప్రదించాలని తెలిపింది. ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు సరైనవేనా అని కూడా రైతులు ఒకసారి తనిఖీ చేసుకోవాలని సూచించారు. సన్న వడ్ల బోనస్ బకాయిల చెల్లింపు, రైతు భరోసా నిధుల విడుదలతో రాష్ట్ర రైతులకు ప్రభుత్వం మరోసారి ఆర్థిక ఊరటనిచ్చింది. సాగుకు అవసరమైన పెట్టుబడులకు ఈ నిధులు తోడ్పడనున్నాయి. పంటల వైవిధ్యీకరణ, సన్న వడ్ల సాగు ప్రోత్సాహం, నేరుగా ఖాతాల్లో నిధుల జమ వంటి చర్యలతో రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రైతులు కూడా ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకుని తదుపరి సీజన్‌కు సిద్ధం కావాలని అధికారులు సూచిస్తున్నారు.

# నాగారం డివిజన్-05 పౌర సేవా కేంద్రంపై జేఏసీ ఆగ్రహం

**నాగారం,ఫిబ్రవరి 16 (ప్రజాస్వరం):**

ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ 05 పౌర సేవా కేంద్రం ప్రజలకు సేవలు అందించడంలో విఫలమవుతోందని జేఏసీ జనరల్ సెక్రటరీ గంద్ర కమలాకర్ పటేల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఈ కార్యాలయంలో గదులు, కౌంటర్లు, సిబ్బంది ఉన్నప్పటికీ, సమస్యల పరిష్కారం జరగడం లేదని ఆరోపించారు. ప్రజలు తమ సమస్యలతో కార్యాలయానికి వెళ్లితే, ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయానికి వెళ్లాలని సూచించడం సరైన విధానం కాదన్నారు. పన్నులు వసూలు చేయడానికి సిబ్బంది అందుబాటులో ఉంటే, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సేవలు అందించలేని పరిస్థితిలో కార్యాలయాన్ని ఖాళీగా ఉంచకుండా కిరాయికి




ఇవ్వాలని, కనీసం ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ప్రజల పన్నులతో నిర్మించిన భవనం ప్రజలకే ఉపయోగపడాలని, లేకపోతే దాని వినియోగంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# త్రిష పేరుతో రాజకీయ రగడ

- తమిళనాడు బీజేపీ నేత దారుణ విమర్శలు
- టీవీకే విజయ్‌తో ముడిపెడుతూ ఆరోపణలు
- విజయ్ త్రిష ఇంట్లోంచి బయటకు రావాలని కామెంట్స్
- సోషల్ మీడియాలో ఘాటుగా స్పందించిన త్రిష
- రాకీయాలకు తన పేరు వాడొద్దని ఆగ్రహం
- రిపీట్ అయితే చర్యలు తీసుకుంటానని వార్నింగ్
- దిగొచ్చిన బీజేపీ నేత.. త్రిషకు క్షమాపణలు



**తమిళనాడు, (ప్రజాస్వరం):**

తమిళనాడులో రాజకీయాలు, సినీ ప్రపంచం మధ్య ఉన్న సన్నిహిత సంబంధం మరోసారి చర్చనీయాంశమైంది. ప్రముఖ నటి త్రిష పేరును రాజకీయ వేదికపై ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారానికి దారితీశాయి. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ చేసిన వ్యాఖ్యలపై సినీ, రాజకీయ వర్గాల నుంచి తీవ్ర ఆక్షేపణలు వ్యక్తమయ్యాయి. వివాదం ముదిరి పెద్ద చర్చకు దారితీసిన తర్వాత నాగేంద్రన్ క్షమాపణలు తెలపడంతో పరిస్థితి కొంతమేర చల్లారింది.

ఇటీవల తమిళనాడులో రాజకీయంగా చురుకుగా మారిన నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీపై నాగేంద్రన్ విమర్శలు చేశారు. విజయ్‌కు రాజకీయ అనుభవం లేదని వ్యాఖ్యానిస్తూ, “ముందుగా త్రిష ఇంటి నుంచి బయటకు వచ్చి రాజకీయాలు చేయాలి” అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ అయ్యాయి. మహిళా నటిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. రాజకీయ విమర్శల్లో ఒక మహిళా కళాకారిణి పేరును లాగడం సరైందా? అనే ప్రశ్నలు తలెత్తాయి.

**త్రిష ఘాటైన స్పందన**

ఈ వ్యాఖ్యలపై త్రిష సోషల్ మీడియాలో స్పందిస్తూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తనకు ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవని, రాజకీయ ప్రయోజనాల కోసం తన పేరును ఉపయోగించడం తగదని స్పష్టం చేశారు. మహిళల వ్యక్తిగత జీవితాన్ని రాజకీయ వేదికపై ప్రస్తావించడం బాధాకరమని పేర్కొన్నారు. “గౌరవం లేని ప్రవర్తనను ప్రశ్నించాల్సిందే” అని ఆమె వ్యాఖ్యానించారు. అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తాను ఎప్పుడూ రాజకీయ పార్టీలకు దూరంగానే ఉన్నానని, నటన ద్వారానే తన గుర్తింపును సాధించానని తెలిపారు. త్రిష వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. సినీ ప్రముఖులు, అభిమానులు ఆమెకు మద్దతు తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడాలని పలువురు కోరారు.

**రాజకీయ వర్గాల ప్రతిస్పందన**

వివాదం రాజకీయ రంగు దాల్చింది. డీఎంకే నేతలు నాగేంద్రన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు కూడా త్రిషకు మద్దతు తెలిపారు. మహిళా సంఘాలు నిరసనలు వ్యక్తం చేశాయి. ఇక బీజేపీ వర్గాలు మాత్రం ఈ వ్యాఖ్యలను ప్రత్యర్థి పార్టీలు వక్రీకరించాయని వాదించాయి. రాజకీయ విమర్శను వ్యక్తిగత దూషణగా చూపుతున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ వివాదం తీవ్రంగా మారడంతో నాగేంద్రన్ స్పందించాల్సి వచ్చింది.

**నాగేంద్రన్ క్షమాపణ**

వివాదం మరింత పెరుగుతున్న నేపథ్యంలో నాగేంద్రన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అలా మాట్లాడకూడదని, పొరపాటు జరిగిందని అంగీకరించారు. త్రిషను ఉద్దేశించి క్షమాపణలు తెలిపారు. ఈ వివాదాన్ని ఇక్కడితో ముగిద్దామని కోరారు. క్షమాపణల తర్వాత పరిస్థితి కొంత శాంతించింది. అయితే రాజకీయాల్లో వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అన్న చర్చ మాత్రం కొనసాగుతోంది.

**త్రిషను గతంలో రాజకీయాల్లోకి లాగిన ఘటనలు**

త్రిష పేరు రాజకీయ చర్చల్లో వినిపించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఆమెను రాజకీయాలతో అనుసంధానిస్తూ పలు వదంతులు వచ్చాయి. కొన్ని సంవత్సరాల క్రితం ఆమె ఒక సామాజిక కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు, అది ఒక ప్రత్యేక రాజకీయ పార్టీకి మద్దతుగా భావించబడింది. అయితే త్రిష వెంటనే స్పష్టతనిస్తూ తాను ఎలాంటి రాజకీయ అనుబంధం లేనని ప్రకటించారు. ఇంకొకసారి ఎన్నికల సమయంలో ప్రముఖ నేతలతో ఒకే వేదికపై కనిపించడంతో ఆమె రాజకీయాల్లోకి వస్తున్నారనే ప్రచారం జరిగింది. ఆ సమయంలో కూడా ఆమె ఖండించారు. అభిమానులతో కలిసి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్లే అలాంటి అపోహలు వచ్చాయని చెప్పారు. సోషల్ మీడియాలో కూడా తరచుగా త్రిష రాజకీయాల్లోకి రావాలని అభిమానులు కోరిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఆమె ఎప్పుడూ నటనపైనే దృష్టి సారిస్తానని, రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని స్పష్టం చేస్తూ వచ్చారు.

**తమిళనాట సినీ–రాజకీయ అనుబంధం**

తమిళనాడులో సినీ తారలు రాజకీయాల్లోకి రావడం కొత్త విషయం కాదు. గతంలో పలువురు నటులు రాజకీయాల్లో కీలక స్థానాలు దక్కించుకున్నారు. ఇప్పుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టడంతో పోటీ మరింత వేడెక్కింది. ఆయన స్థాపించిన టీవీకే పార్టీ యువతను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీల నుంచి విమర్శలు కూడా పెరుగుతున్నాయి. విజయ్, త్రిష కలిసి అనేక సినిమాల్లో నటించారు. అందుకే నాగేంద్రన్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారితీశాయి. అయితే ఒక నటి పేరును రాజకీయ విమర్శల్లో ప్రస్తావించడం సరైంది కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**మహిళల గౌరవం – రాజకీయ సంస్కృతి**

ఈ సంఘటనతో మహిళల గౌరవంపై మరోసారి చర్చ మొదలైంది. రాజకీయ నాయకులు విధానాలపై విమర్శలు చేయాలి గానీ, వ్యక్తిగత వ్యాఖ్యలు చేయకూడదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా మహిళల పేర్లను లాగడం రాజకీయ సంస్కృతికి మంచిది కాదని చెబుతున్నారు. సోషల్ మీడియా యుగంలో చిన్న వ్యాఖ్య కూడా పెద్ద వివాదంగా మారే అవకాశం ఉంది. అందుకే ప్రజా నాయకులు జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

త్రిషపై చేసిన వ్యాఖ్యలు, దానికి వచ్చిన ప్రతిస్పందనలు తమిళనాట రాజకీయాల్లో సంచలనం సృష్టించాయి. క్షమాపణలతో ఈ వివాదం ముగిసినట్లే కనిపించినా, మహిళలపై రాజకీయ వ్యాఖ్యల అంశం మళ్లీ ప్రధాన చర్చగా మారింది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నేతలు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాజకీయ, సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. సినిమా, రాజకీయాలు తమిళనాడులో ఎప్పుడూ కలిసే ప్రయాణించాయి. కానీ ఆ ప్రయాణంలో వ్యక్తిగత గౌరవం, పరస్పర మర్యాదలు కాపాడుకోవడం మరింత ముఖ్యమని ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది.

# బాచుపల్లిలో ‘సీజ్’కు సవాల్...అధికారుల కళ్లముందే అక్రమ నిర్మాణం కొనసాగింపు

- బాచుపల్లిలో అధికారులకు ఓపెన్ ఛాలెంజ్
- అధికారుల సీజ్ ఫెయిల్... అక్రమ నిర్మాణం ఫుల్ స్పీడ్!

**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 16:(ప్రజాస్వరం):**

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి సిగ్నల్ సమీపంలో నిజాంపేట్ వెళ్లే ప్రధాన రహదారిపై అక్రమంగా కొనసాగుతున్న నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఇటీవల సీజ్ చర్యలు చేపట్టారు. అధికారుల రాకతో నిర్మాణం పూర్తిగా ఆగిపోయిందని స్థానికులు భావించారు. అయితే, కొన్ని రోజులకే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సీజ్ చేసిన నిర్మాణ ప్రాంగణంలో తిరిగి పనులు ప్రారంభమవడం సంచలనంగా మారింది. అధికారుల సీజ్ ఫ్లెక్సీ, నోటీసులు ఉన్నప్పటికీ నిర్మాణదారులు యథావిధిగా పనులు కొనసాగించడం గమనార్హం. “సీజ్ చేస్తే మాకేం?” అన్న ధోరణితో నిర్మాణదారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**సీజ్... తర్వాత టౌన్ ప్లానింగ్ అధికారులు సైలెన్స్?**

టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసి వెళ్లిపోయిన తర్వాత పర్యవేక్షణ లోపించిందా? లేక నిర్మాణదారులకు ఎక్కడైనా అండదండలున్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సీజ్ చేసిన ప్రదేశంలో మళ్లీ కూలీలు, నిర్మాణ సామగ్రి కనిపించడం అధికారుల చర్యలపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. సీజ్ అంటే కేవలం ప్రకటన కోసమేనా? లేక అక్రమ నిర్మాణాలను పూర్తిగా అడ్డుకునే ఉద్దేశం లేదా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రజల్లో అసంతృప్తి**

బాచుపల్లి ప్రధాన రహదారి ప్రాంతం ట్రాఫిక్ సమస్యలతో ఇప్పటికే ఇబ్బందులు పడుతోంది. అలాంటి ప్రదేశంలో అనుమతులు మించి నిర్మాణం కొనసాగడం భవిష్యత్తులో రహదారి విస్తరణకు అడ్డంకిగా మారవచ్చని స్థానికులు










అంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**అధికారుల నుండి ఇక ఏం చర్యలు ఉండబోతున్నాయి**

సీజ్ చేసిన నిర్మాణం మళ్లీ కొనసాగుతుండటంతో టౌన్ ప్లానింగ్ విభాగం ప్రతిష్ట దెబ్బతింటుందనే చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకుని నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేస్తారా? లేక ఇదీ మరో ‘సీజ్ నాటకం’గానే మిగిలిపోతుందా? అన్నది వేచి చూడాల్సిందే. “అక్రమాలపై నిజమైన చర్యలు లేకపోతే రానున్న రోజుల్లో ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా బాచుపల్లి ఉండబోతుందని చెప్పుకోవచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17174, CELL : 8008609999